రవాణా విద్య

1 మార్కు ప్రశ్నలు

1. రవాణా నిర్వహణ దేనిపై ఆధారపడి ఉంది?

జ. రవాణా నిర్వహణ చాలావరకు రవాణా విద్యపై ఆధారపడి ఉంటుంది.

2. ట్రాపిక్ విద్య (లేదా) రోడ్లను ఉపయోగించడంలో భద్రతా చర్యలు ఎందుకు అవసరం?

జ. రోడ్లను ఉపయోగించడంలో భద్రతాచర్యలు అవసరం. ఎందుకంటే అవి రోడ్లపై ప్రమాదాల్ని నివారించడానికి సహాయపడతాయి.

3. సైకిళ్ళపై వెళ్లేటప్పుడు పాటించాల్సిన రెండు భద్రతా చర్యలు తెల్పండి?

జ. సంజ్ఞ చేయకుండా సైకిల్‌ను ఆకస్మాత్తుగా ఆపరాదు. ఇంధన శక్తితో నడిచే వాహనాలతో పోటిపడకూడదు.

4. చీకటి సమయంలో సైకిల్‌కు, వాహనాలకు తప్పనిసరిగా ఉండాల్సినవి ఏవి?

జ. చీకటి సమయంలో సైకిల్‌కు, వాహనాలకు తప్పనిసరిగా ఉండాల్సినవి ముందు దీపం, వెనుక ఎర్రటి రిఫ్లెక్టర్ తప్పనిసరిగా ఉండాలి.

5. కాలిబాటను ఉపయోగించే వారు ఎక్కడ రోడ్డు దాటాలి.

జ. పాదచారులు జీబ్రాక్రాసింగ్ దగ్గర రోడ్డుదాటాలి.

2 మార్కుల ప్రశ్నలు

1. రోడ్లను ఉపయోగించడంలో భద్రతా చర్యలను పాటించడం ఎందుకవసరం?

(లేదా)

రోడ్లను ఉపయోగించేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

జ. 1. రోడ్లను ఉపయోగించేటప్పుడు భద్రతా చర్యలు తీసుకోవడం వల్ల ప్రమాదాలని నివారించవచ్చు.

2. తన ప్రాణమే కాకుండా ఇతరుల ప్రాణాలనూ కాపాడవచ్చు.

3. వాహనాలకు ఎటువంటి నష్టం కాకుండా చూసుకోవచ్చు. ఈ చర్యలను పాటించిన వారు ఇతరులకు మార్గదర్శకం అవుతారు. పోలీసులు పట్టుకుని ఫైన్‌లు చెల్లించమంటారనే భయం ఉండదు.

2. సైకిళ్ళను ఉపయోగించడంలో అవసరమైన మూడు భద్రతా చర్యలను తెలపండి?

జ. 1. సైకిల్ని ఉపయోగించే వారు సంజ్ఞ చేయకుండా సైకిల్‌ను ఆకస్మాత్తుగా ఆపకూడదు.

2. కాలి బాటపై సైకిల్ని నడపకూడదు.

3. ఇంధన శక్తిచే నడిచే వాహనాలతో పోటీపడకూడదు.

4 మార్కుల ప్రశ్నలు

1. రోడ్లను ఉపయోగించడంలో భద్రతా చర్యలు ఎందుకు అవసరం?

జ. 1. రోడ్లను ఉపయోగించడంలో భద్రతా చర్యలను తీసుకోవడం వల్ల ప్రమాదాలను నివారించవచ్చు.

2. భద్రతా చర్యలను పాటించడం వల్ల గమ్య స్థానాలకు క్షేమంగా త్వరగా చేరవచ్చు.

3. వాహనాలకు ఎటువంటి నష్టం రాకుండా చూసుకోవచ్చు.

4. రోడ్లను ఉపయోగించడంలో భద్రతాచర్యల్ని పాటించినవారు ఇతరులకు మార్గదర్శకమౌతారు.

5. భద్రతాచర్యల్ని పాటించడం వల్ల పోలీసులు పట్టుకుని ఫైన్ చెల్లించమంటారనే భయం ఉండదు.

6. భద్రతా చర్యలు పాటించినట్లయితే రవాణాను సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యమౌతుంది.

బహుళైచ్ఛిక ప్రశ్నలు

1. సైకిల్ వెనుకభాగంలో వుండాల్సింది

ఎ) లోడ్ క్యారేజీ బి) తెలుపు హెడ్‌లైట్ సి) ఎర్రటి రిఫ్లెక్టర్ డి) ఆకుపచ్చ లైట్

2. ''జీబ్రాక్రాసింగ్'' ఎవరి కోసం

ఎ) పోలీసు వారికి బి) సైకిల్ పై వెళ్లేవారికి

సి) వాహనాల పై వాళ్లేవారికి డి) పాదచారులకు

3. మోటారు వాహనాలపై వేళ్ళే వారికి తప్పనిసరిగా ఉండాల్సింది

ఎ) బ్రేకులు బి) గాలి సి) లైసెన్స్ డి) లైట్

జవాబులు

1) సి 2) డి 3) సి

ఖాళీలను పూరించండి

1. రవాణా నిర్వహణ చాలావరకు ..... పై ఆధారపడి ఉంటుంది.
2. ..... అనే గుర్తు రాసి ఉంటే ఆ రోడ్డు పై వెళ్ళకూడదు.
3. బాగా ఆలోచించి రూపొందించిన రోడ్డు భద్రతా చర్యల వల్ల ..... నివారించడం సాధ్యం.
4. ఇంధన శక్తితో నడిచే వాహనాలు నడుపువారు ..... తప్పని సరిగా కలిగి ఉండాలి.

జవాబులు

1) రవాణా విద్య 2) ప్రవేశం లేదు 3) ప్రమాదాలు 4) డ్రైవింగ్ లైసెన్స్